GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శనివారం 3-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## అనాధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలో గల నాదర్ గుల్ డివిజన్ లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా మీర్ పేట్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికొండ బాలక ృష? గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశేష అన్నదాన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న సుమారు 150 మంది అభాగ్యులకు అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలక ృష?, బొల్లపల్లి కుమార్, సూర?గంటి విజయ్, పెద్దబావి బాబు, రవి గౌడ్, ఓర్సు స్వామి, గిరి ముదిరాజ్, రవి కుమార్, ఆకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ స్వామి 'జలక్రీడా మహోత్సవం'



- ఘనంగా అయ్యప్ప పంబరట్టు (పంబారత్త..) వేడుకలు
- శరంగోషాతో మార్మోగిన ఆధ్యాత్మిక గ్రామం
- గరుడ రూపంలో వేడుకలను తిలకించిన మణికంఠ స్వామి

3లో

## అంగన్వాడీలో కానరాని కనీస వసతులు



2 లో



# చైనా మాంజా డేంజర్

- పతంగుల మాంజా ప్రాణాంతకం
- రోడ్డుపై వెళ్లాలంటేనే వాహనదారులకు భయం
- వరుస ఘటనలతో పోలీసులు అప్రమత్తం
- ఈ-కామర్స్ సంస్థల్లో అమ్మకాలపై ఎన్‌హెచ్ఆర్‌సిలో ఫిర్యాదు

2 లో

# చైనామాంజా డేంజర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కంటికి కనిపించని సన్నదారం తమ గొంతు కోసేస్తుండడంతో నగరవాసులు ప్రత్యేకించి వాహనదారులు భయపడుతున్నారు. నిషేధిత చైనామాంజా వాహనదారుల పాలిట యమపాశంగా మారుతోంది. సరదా కోసం ఎగురవేస్తున్న గాలిపటాలు అమాయకుల ప్రాణాలమీదకు తెస్తున్నాయి. సింథటిక్ నైలాన్ లేదా ప్లాస్టిక్ దారానికి గాజు పొడి, లోహధూళి వంటి పదునైన పదార్థాలు పూత పూసి తయారు చేసిన ఈ చైనా మాంజా ప్రాణాంతకంగా మారుతోంది. పతంగి తెగకుండా ఉండడంతో పాటు ఎదుటివారి పతంగిని సులభంగా తెంపుతుందన్న కారణంతో యువత ఎక్కువగా ఈ మాంజాను ఉపయోగించేందుకు ఆసక్తి చూపుతోంది. తెలుగురాష్ట్రాల్లో సంక్రాంతి వేళ గాలిపటాలు ఎగురవేస్తూ చైనామాంజాను వాడడం ప్రమాదాలకు దారితీస్తోంది. పతంగులు చెట్లకు, విద్యుత్ స్తంభాలకు చిక్కుకున్నప్పుడు అక్కడే మాంజా వేలాడుతుండడంతో పక్షులు, జంతువులకు ప్రాణాంతకంగా మారుతున్నాయి. ద్విచక్రవాహనదారులు, పిల్లలు ఈ మాంజాకు తగిలి తీవ్రగాయాలు, కొన్నిచోట్ల చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయి. చైనా మాంజా అమ్మకం, వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ వ్యాపారులు దొంగచాటుగా విక్రయిస్తున్నారు. ఢిల్లీ, యూపీ, మీరట్ తదితర ప్రాంతాల నుంచి అక్రమంగా నగరానికి దిగుమతి చేసుకుని ఈ దందా చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు కలిసి దాడులు చేసినా వీరి వ్యాపారం కొనసాగుతూనే ఉంది. సౌత్‌జోన్, ఈస్ట్‌జోన్ సౌత్‌ఈస్ట్ జోన్, సౌత్‌వెస్ట్ జోన్లలో ఎక్కువగా చైనా మాంజా అమ్మకాలు జరుగుతాయని, ఈ మాంజా అమ్మకాలపై స్పెషల్ డ్రైవ్ పెట్టామని, సంక్రాంతి వరకు ఈ డ్రైవ్ కొనసాగుతుందని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ చెప్పారు. పాతబస్తీలో చైనా సింథటిక్ నైలాన్ గ్లాస్ కోటెడ్ మాంజా అక్రమంగా విక్రయిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారని పోలీసులు తెలిపారు. రెండు వేర్వేరు కేసుల్లో అక్రమంగా చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తులపై కేసులు పెట్టామని, మొత్తం 24 చైనా మాంజా బాబిన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. చైనా మాంజా కొనుగోలు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

### ఈ కామర్స్ సంస్థలపై ఫిర్యాదు

చైనామాంజా క్రయవిక్రయాలపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో అడ్వకేట్ రామారావు ఫిర్యాదు చేశారు. గత వారం నగరంలో జరిగిన ఘటనల నేపథ్యంలో హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు చేశామని ప్రముఖ న్యాయవాది రామారావు తెలిపారు. దీంతో పాటు ఆన్‌లైన్ కేంద్రంగా చైనా మంజా విక్రయిస్తున్న అమెజాన్, మీషో, పతంగ్‌దోరీ వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ సంస్థలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆయా సంస్థలపై కేసు నమోదు చేసిందని రామారావు పేర్కొన్నారు.

### 53కేసులు నమోదు

గత సంవత్సరం లంగర్‌హౌస్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మీద ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఒక ఆర్మీ జవాన్ మెడకు చైనీస్ మాజా తాకడంతో తీవ్రంగా గాయపడిన జవాన్ మృత్యువాత పడిన విషయం తెలిసిందే. గతంలో ఎల్బీనగర్ ప్రాంతంలో తల్లిదండ్రులతో కలిసి ద్విచక్రవాహనంపై వెళున్న చిన్నారి మెడకు మాంజా కోసుకోవడంతో మృత్యువాత పడింది. పాతబస్తీ నవాబ్‌సాబ్‌కుంటకు చెందిన జమీల్ అనే యువకుడు తన బైకుపై చార్మినార్ వైపు వెళ్తుండగా షంషీర్‌గంజ్ వద్ద గొంతుకు మాంజా తగలడంతో గొంతు తెగింది. దాంతో పాటు ఆయన మెడ, ముఖం, చేతులకు గాయాలయ్యాయి. అతనిని ఆసుపత్రికి తరలించగా 22 కుట్లు పడ్డాయని జమీల్ తండ్రి చెప్పారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నారు. గతవారం కీసరలోని మల్లికార్జున నగర్‌లో చైనా మాంజా కారణంగా జశ్వంత్‌రెడ్డి అనే యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. జశ్వంత్ బైక్‌పై వెళ్తుండగా నైలాజన్ మాంజా మెడకు చుట్టుకోవడంతో గొంతు భాగం తీవ్రంగా తెగిపోయింది. గాయం లోతుగా ఉండడంతో అతనికి 19 కుట్లు పడ్డాయి. ఈ నేపథ్యంలో పోలీసు స్పెషల్ డ్రైవ్‌లో ఇప్పటి వరకు చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# అంగన్వాడీ లో కానరాని కనీస వసతులు

**బీజేపీ నాయకుల ఆరోపణ**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్పేట్ సర్కిల్‌లో బడంగ్పేట్ నుంచి అల్మాస్‌గూడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న అంగన్వాడీ కేంద్రంలో కనీస సౌకర్యాలు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామక ృషా?రెడ్డి ఆరోపించారు. అంగన్వాడీ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, బాత్రూంలలో నీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చుట్టుపక్కల ఇళ్ల నుంచి నీటిని తెచ్చుకుని ఉపయోగించుకోవాల్సిన దుస్థితి నెలకొందని, కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని టాయిలెట్ల మరమ్మతుల కోసం 36 వేల రూపాయలు, ఇతర రిపేర్లకు17 వేల రూపాయలు మంజూరైనా, డిప్యూటీ కమిషనర్ త్రిలేశ్వరరావు స్పందించడం లేదని, అదేవిధంగా కాలనీవాసులు అంగన్వాడీ కేంద్రం ముందు చెత్తను వేయడంతో తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఏర్పడుతోందన్నారు. స్థానిక శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, అక్కడే చెత్తను కాల్చడం వల్ల వచ్చే పొగను చిన్నారులు పీల్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ అభివ ృద్ధి జరిగిందని చెబుతున్నా, అంగన్వాడీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రస్తుత జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ (బడంగ్పేట్ కార్పొరేషన్) ఉందని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రానికి విడుదలైన నిధులను వినియోగించకుండా దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# యూట్యూబర్ అన్వేష్ పై పాలకీడు పీఎస్ లో ఫిర్యాదు

**హిందూ దేవతలు, మహిళలలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పిర్యాదు**

**పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్**

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** హిందూ దేవతలపై , మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ అన్వేష్ పై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా పాలకీడు పోలీస్ స్టేషన్ నందు సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ ఇటీవల నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ యూట్యూబర్ అన్వేష్ డిసెంబర్ 28 వ తేదీన తన యూట్యూబ్ ఛానల్ ద్వారా భారతదేశంలోని హిందూ దేవి దేవతలను హిందూ మహిళలను కించపరుస్తూ మతాల మధ్య విదేశాలను రెచ్చగొడుతూ మనుషులను హత్య చేయండి అని బహిరంగ వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేయడం సమాజ శాంతి భద్రతలకు సుస్థిరతకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నాడనీ ఇదే విధంగా నటుడు శివాజీ సనాతన ధర్మానికి అనుగుణంగా మహిళలు చీర కట్టుకొని నిండుగా ఉండాలి అన్నందుకు నటుడు శివాజీపై పలు వ్యాఖ్యలు చేశాడని,హిందూ ఆలయాలపై అర్ధ నగ్నంగా ఫోటోలు ఉంటాయి కాబట్టి ఆలయాలను ధ్వంసం చేయాలని వ్యాఖ్యలు చేయడం జరిగిందనీ వెంటనే ఈ ఫిర్యాదు పై విచారణ చేపట్టి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రామావత్ నరినాయక్, బిజెపి గిరిజన మోక్ష జిల్లా నాయకుడు మలావత్ లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల గ్రామ కమిటీ..!!

**- గ్రామశాఖ అధ్యక్షులుగా రాళ్లబండి సంపత్, ఉపాధ్యక్షులుగా గాడిపెల్లి మల్లేష్.**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులుగా రాళ్లబండి సంపత్, ఉపాధ్యక్షులుగా గాడిపెల్లి మల్లేష్ ని మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాళ్లబండి బక్కయ్య,మాజీ సర్పంచ్ ఇమ్మడిశెట్టి మల్లక్క ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది అనంతరం బీఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు గా పల్లె రాకేష్ మరియు ఉపాధ్యక్షులుగా ఆర్ల ప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా రాళ్లబండి రాజు ఏకగ్రీవం కావడం జరిగింది.. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చీటి మాధవరావు,రాళ్లబండి రవీందర్, నాయకులు పల్లె రాజయ్య, చాకినాల నీలయ్య మరియు బీఆర్ఎస్ గ్రామ పెద్దలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది..



# మోడీ ప్రభుత్వం తెచ్చిన ప్రమాదకరమైన నాలుగు చట్టాలను వెంటనే విరమించుకోవాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**




**భూదాన్ పోచంపల్లి, జనవరి 02(క్రైమ్ మిర్రర్):** పార్లమెంటు సమావేశాలలో అడ్డదారిగా మోడీ ప్రభుత్వం ఆమోదింప చేసుకున్న లేబర్ కోడ్లను, విద్యుత్ సవరణ బిల్లును, జీ రాం జీ బిల్లును, న్యూక్లియర్ రియాక్టులకు ప్రైవేటు వ్యక్తులకు అవకాశం కల్పించడం లాంటివి వెంటనే విరమించుకోవాలని వాటి పరిణామాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ తెలిపారు. వాటికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతు కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అధిక లాభాలు గడించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. కోడ్లతో కార్మికులు సమ్మె హక్కును కోల్పోతారనీ , ఉద్యోగ భద్రత ఉండదనీ, కనీస వేతనాల కోసం కార్మికులు బేరసారాలు ఆడే హక్కును కోల్పోతారని అన్నారు. ఇప్పటివరకూ విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వ ఆధీనంలో నడిచేదనీ దాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే విద్యుత్ సవరణ చట్టాన్ని మోడీ సర్కారు చేసిందని విమర్శించారు. ఈ చట్టం వల్ల క్రాస్ సబ్సిడీ ఎగిరిపోతుందనీ, రైతులు, పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కోల్పోతారని తెలిపారు. సబ్సిడీ మీద విద్యుత్ పొందుతున్న విద్యా సంస్థలు, ఆస్పత్రులు ఆ సౌకర్యాన్ని కోల్పోతాయని తెలిపారు. కొత్త చట్టం ద్వారా విద్యుత్ లైన్లను ప్రయివేటు కంపెనీలు వాడుకునే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని అన్నారు. అదానీ, అంబానీ, గోద్రెజ్, సుజాన్, వంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఎప్పటి నుంచో పంపిణీ వ్యవస్థను తమకివ్వాలని ఒత్తిడి తేవడంతోనే మోడీ సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కూడా మూడో డిస్కమ్ ఏర్పాటును రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. లాభాలు వచ్చే వాటిని ప్రయివేటు కంపెనీలకు అప్పగించి, నష్టాలు వచ్చే వాటిని ప్రభుత్వ ఆధీనంలో ఉంచి క్రమంగా ప్రజలకు సేవలను తగ్గించే కుట్ర దీని వెనుక ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని చట్టాన్ని మార్చి 'జీ రాం జీ' చట్టం తేవడం అంటే ఉపాధి నుండి గ్రామీణ ప్రజలను దూరం చేయడమే అని విమర్శించారు. ఈ జీ రాం జీ చట్టం ప్రకారం రాష్ట్రాలకు పెనుభారంగా మారబోతున్నదనీ , ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రాలు 40 శాతం నిధులను ఖర్చుచేయకపోతే కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులను ఆపేస్తుందని తెలిపారు. ఆ చట్టం ద్వారా దేశంలోనే ఎక్కువ పనిదినాలను వాడుకుంటున్న మన రాష్ట్రం తీవ్రంగా నష్టపోబోతుందని తెలిపారు. గ్రామీణ భూస్వాములకు , పట్టణాల్లోని కార్పొరేట్ల సంస్థలకు కారుచౌకగా కూలీలు దొరికేలా ఈ చట్టం ఉందని, దళితులు, గిరిజనులు ఎక్కువ శాతం నష్టపోతారని ఆవేదన వెలిబుచారు. ఇన్సూరెన్స్ చట్టంలో మార్పులు తెచ్చి విదేశీ సంస్థలకు ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని విమర్శించారు. శాంతి పేరుతో తీసుకొస్తున్న న్యూక్లియర్ లయబులిటీ బిల్లు విదేశీ సంస్థలు కంపెనీలు స్థాపించే అవకాశాన్ని కలిస్తుందనీ, ప్రమాదాలు జరిగితే కంపెనీల బాధ్యత కాదని ఆ చట్టంలో పేర్కొనటం దేశానికే ప్రమాదకరమని హెచ్చరించారు. పర్యావరణం దెబ్బతిన్నా, మనుషులు చచ్చినా సరేగానీ కార్పొరేట్ల లాభాలే ముఖ్యమన్నట్టు మోడీ సర్కారు వ్యవహరిస్తుందని విమర్శించారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెల్లికంటి జంగయ్య, కోటా అశోక్ , సామ జంగారెడ్డి, కల్లూరి బిక్షపతి, బోయపల్లి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# మణికంఠ స్వామి 'జలక్రీడా మహోత్సవం'



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి;** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. అయ్యప్ప మాలధారణ భక్తులతో శుక్రవారం సందడిగా మారింది. అయ్యప్ప పంబారట్టు (జలక్రీడ) సమీపంలోని గోదావరిలో కన్నులపండువగా జరిగింది. జల క్రీడలో భాగంగా అయ్యప్ప స్వామికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, బస్వం, పంచదార, గంధం, పసుపుతో అభిషేకం చేశారు. జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో శుక్రవారం అయ్యప్ప పంబారట్టు ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. కేరళ రాష్ట్రంలోని శబరిమలై సన్నిధానం సమీపంలోని పంబానదిలో ఏ విధంగా జరుగుతుందో అదే రీతిలో ఉత్సవాలు జరిపారు. అయ్యప్ప స్వామికి జలక్రీడ..మహాదేవపూర్ మండలం సూరారం గ్రామం సమీపంలోని మేడిగడ్డ గోదావరిలో శుక్రవారం మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 3.30 గంటల వరకు అయ్యప్ప పంబారట్టు(జల క్రీడ) ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సమీపంలోని ఏర్పాటు చేసిన వేదికపై అయ్యప్ప విగ్రహాన్ని ప్రతిష్ఠించి శివాకేశవ ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చారి మరియూ నాగరాజు శర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ అయ్యప్పస్వామిని కొలుస్తూ పాలు, పెరుగు, నెయ్యి, భస్మం(విభూది), పంచదార, చందనం, పసుపు, పండ్లు, తేనె, జలంతో వందలాదిగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో అభిషేకం చేశారు. అభిషేక సమయంలో ఆకాశంలో గరుడ పక్షులు సంచరించడంతో అయ్యప్పస్వామి గరుడ రూపంలో వేదులకను తిలకించేందుకు వచ్చాడని చేతులు జోడించి స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్మరించారు.పంబరట్టు విశిష్టత..కేరళలోని పంబా నదిలో అయ్యప్ప స్వామికి చేసే విధంగా, స్థానికంగా గోదావరి లేదా నదులలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమం. ఇది అయ్యప్ప భక్తికి, ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక ముఖ్యమైన ఘట్టం. శబరిమల యాత్రకు వెళ్లే ముందు, లేదా యాత్ర తరువాత భక్తిని చాటుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు



# జీవాలకు నట్టల మందును తప్పనిసరిగా వేయించాలి

**సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జీవాలకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలని రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తాండ్ర సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో పశు వైద్య, సంవర్థక శాఖ ఆధ్వర్యంలో నటల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి పలు జీవాలకు నట్టల నివారణ ద్రావణాన్ని వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని గొర్ల మేకల కాపరులు తమ జీవాలకు తప్పకుండా నట్టల నివారణ ద్రావణాన్ని వేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని గొర్ల మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వెటర్నరీ డాక్టర్ నాగరాజు, వార్డ సభ్యులు రామస్వామి, హరీష్, సిబ్బంది జె వి ఓ రాజు, ఆంజనేయులు జంగయ్య బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓటర్ల జాబితా విడుదల: అభ్యంతరాల స్వీకరణకు మున్సిపల్ కమిషనర్ పిలుపు

**రామ కృష్ణాపూర్ జనవరి 2 (క్రైమ్ మిర్రర్ ):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమైందని మున్సిపల్ కమిషనర్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వార్డుల వారీగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డుతో పాటు పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు..ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తప్పులు,వార్డుల మార్పు వంటి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు కార్యాలయంలో సమర్పించవచ్చని.అభ్యంతరాలను అధికారుల బృందం 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని అన్నారు.అన్ని సవరణలు పూర్తి చేసిన అనంతరం, జిల్లా కలెక్టర్ ఆమోదంతో 10వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి ఒక్కరూ జాబితాలో తమ పేరు ఉందో లేదో సరిచూసుకోవాలని కమిషనర్ కోరారు. గతంలో 2020 ఎన్నికల సమయంలో ఓటు వేసిన వారు కూడా, ప్రస్తుతం ఏదైనా పొరపాట్ల వల్ల వార్డులు మారాయేమో గమనించాలని సూచించారు. ఏదైనా మార్పులు కోరుకునే వారు తగిన ఆధారాలతో (లోకల్ ప్రూఫ్) దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 10వ తేదీ తర్వాత జాబితాలో ఎలాంటి మార్పులకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు.



# యాసంగి సీజన్ కు సరిపడా యూరియాను పంపిణీ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి



**చౌటుప్పల్.జనవరి 2. క్రైమ్ మిర్రర్:** రానున్న యాసంగి సీజన్ కు సరిపడా యూరియా ను రైతులకు నేరుగా పంపిణీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద తెలంగాణ రైతు సంఘం చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సంబంధిత అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ప్రతి ఎకరాకు మూడు బస్తాల యూరియాను నేరుగా రైతులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు చీర్క సంజీవరెడ్డి,పొట్ట శ్రీను,ఆకుల ధర్మయ్య, బండారు నరసింహ, సప్పిడి రాఘవరెడ్డి, జక్కడి గోపాల్ రెడ్డి, రాగిరి కృష్ణయ్య, బోయ యాదయ్య, బాతరాజు లింగస్వామి, గంగాపురం బిక్షమయ్య, ఆనగంటి కోటేశ్వర్ లు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ బీఎస్పీ పట్టణ అధ్యక్షుడిగా బొల్లి నరేష్ ఎన్నిక



**రామకృష్ణాపూర్ జనవరి 2 (క్రైమ్ మిర్రర్):** బహుజన్ సమాజ్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ నూతన అధ్యక్షుడిగా బొల్లి నరేష్ ఎన్నికయ్యారు. జిల్లా ఇన్చార్జి నాగుల కిరణ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ పార్టీ జోనల్ కో–ఆర్డినేటర్ కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, దాగం శ్రీనివాస్ హాజరై నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బొల్లి నరేష్ మాట్లాడుతూ బీఎస్పీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేరవేస్తానని హామీ ఇచ్చారు.రామకృష్ణాపూర్ పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.సామాజిక న్యాయం ,ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మతిన్ ఖాన్, మందమర్రి మండల అధ్యక్షుడు గాజుల శంకర్, తిరుపతి, గోపి పాల్గొన్నారు

# మూసీ ప్రక్షాళన ఏమైంది ఆర్భాటం తప్ప ఆచరణలో ఏది

- ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్భాటంగా ప్రకటించిన మూసీ ప్రక్షాళన ఏమైందో సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని సిపిఎంమండలకార్యాలయంలో కూర శ్రీనివాస్ అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన చేసి జిల్లాలో 8 మండలాల్లో 10 లక్షల ఎకరాలతో పాటు ఈ ప్రాంత ప్రజలకు విషపు నీటి నుండి విముక్తి కల్పిస్తామని ముఖ్యమంత్రి గొప్ప మాటలు చెప్పిన అవి ఆర్భాటానికి తప్ప ఆచరణకు నోచుకోకపోవడం లేదని ఆయన అన్నారు జిల్లాలో మూసీ విషపు నీటికి ప్రత్యామ్నాయంగా అవకాశం ఉన్న బస్వాపురం ప్రాజెక్టు పనులను పూర్తి చేసి తాగు,సాగునీరు అందించడానికి అవకాశం ఉందని ప్రభుత్వ మాత్రం గత రెండుసంవత్సరాలుగా కేవలం 500 కోట్లు కేటాయించడానికి ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.భువనగిరి శాసనసభ్యులు కుటుంబం అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో బస్వాపురం ప్రాజెక్టు కోసం ప్రస్తావిస్తూ100 కోట్లు కేటాయించాలని కోరినప్పటికీ ముంపు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం చెల్లించడానికి 210 కోట్లు కేటాయించాల్సి ఉందని100 కోట్లతో ఏ రకంగా పరిహారాన్ని అందిస్తారన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో 500 కోట్లను కేటాయించి పనులను పూర్తి చేసి మూసీ కాలుష్యం నుండి విముక్తి కల్పించేందుకు బస్వాపురం ప్రాజెక్టును నింపి ప్రజలకు సాగునీటి అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మూసీప్రక్షాళనతోపాటు బస్వాపురం ప్రాజెక్టు నిధుల కేటాయింపు పై స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం గత రెండుసంవత్సరాలుగా చెబుతున్న మాటలకు చేస్తున్న పనులకు ఎక్కడ పొంతన లేకుండా ఉన్నదని వెంటనే నిధుల కేటాయింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిపిఎం భవిష్యత్తు కార్యాచరణ ను ప్రకటిస్తుందని ప్రజాభవన్ ముట్టడిని నిర్వహిస్తామని హెచ్చరించారు అదేవిధంగా సహకార సంఘాల కు ఎన్నికలను నిర్వహించాలని నామినేటెడ్ చేసుకొని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే రైతుల నుండి తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా సహకార సంఘాల సొసైటీల చైర్మన్ ల ఎంపికలోరిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,మండల కమిటీ సభ్యులు గాజులఆంజనేయులు, మొగిలిపాక గోపాల్, దుబ్బ లింగం,కవిడే సురేష్,బూడిద మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ

- వృధా ఖర్చు చేయకుండా సమాజసేవకు కృషి చేయండి
- యువ నాయకుడు నంద్యాల శ్రీనివాస్

**క్రైమ్ మిర్రర్ మాడుగులపల్లి ప్రతినిధి:** నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా వృధా ఖర్చు చేయకుండా విద్యార్థిని, విద్యార్థులకు వారికి అవసరమయ్యే సామాగ్రిని బహుపించామని యువ నాయకుడు నంద్యాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండలంలోని భీమనపల్లి, చర్లగూడెం గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో యువ నాయకుడు నంద్యాల శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు,నోట్ బుక్స్ లను పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా వృధా ఖర్చు చేయకుండా విద్యార్థిని, విద్యార్థులకు వారికి అవసరమయ్యే సామాగ్రిని బహుపించామని తెలిపారు, అదేవిధంగా విద్యార్థులు గురువులు బోధించే పాఠాలను విని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల జానీ, రాజేష్, ప్రవీణ్, జయంత్ అభిలాష్, రాజకుమార్, పవన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆరూరు గ్రామపంచాయతీకి విధి దీపాలు అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరుగ్రామపంచాయతీ ( 3 మూడో వార్డు నెంబర్ కసిర బోయిన మత్యగిరి తను సొంత నిధులతో విధి దీపాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంతరెడ్డి,మరియు అరూర్ గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్,మాజీ మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కోడి తాల కర్ణాకర్ వార్డు నెంబర్లు రేక మత్స్యగిరి వేముల అనిల్ కుమార్ కేదరినరేష్–మనీషా దామర అంజయ్య జక్కల మత్స్యగిరి కసరబోయిన వెంకటేశం నరాముల మహేష్ ముక్కాల గణేష్ కొప్పుల మధు బుర్ర శివ గ్రామ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: పబ్బు రాజు గౌడ్

**చౌటుప్పల్.జనవరి 02. క్రైమ్ మిర్రర్ :** రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ ఎన్నిక సన్నాహాక సమావేశంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,పబ్బు రాజ్ గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ... త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా స్థానిక నాయకులు,కార్యకర్తలు పని చేస్తూ చౌటుప్పల్ పురపాలిక పరిధిలోని 20 వార్డుల్లో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా ఫిషరీస్ చైర్మన్ పాశం సంజయ్ బాబు,చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ,తిరుపతి రవీందర్, బొంగు జంగయ్య గౌడ్,మొగుదల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, కొయ్యల సైదులు, బాబా షరీఫ్, హన్నుభాయ్, బొబ్బిళ్ళ మురళి,చేన్నగోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలమ్మ కు ఘన నివాళి

**నూతనకల్( క్రైమ్ మిర్రర్,):** మండల పరిధిలోనివెంకేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాతంగి బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ సర్పంచ్ యిమ్మడి జయకుమార్ బాలమ్మ మృతదేహం పై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళి అర్పించారు.ఈనాటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు కుంట్ల చంద్రారెడ్డి,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోనుకనూరి సైదులు గౌడ్,వార్డు మెంబర్లు పాల్వాయి రాములు, గంగాధరి శ్రీధర్, మాతంగి మహేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాతంగి మల్లయ్య, కుంట్ల పవన్ రెడ్డి, పాల్వాయి వెంకన్న, మాతంగి సాయి, మాతంగి శ్రీను, పాల్వాయి పరశురాములు, పాల్వాయి లింగయ్య, పాల్వాయి జయమ్మ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**బీసీ-ఏ లోకి మార్చాలని రవి ముదిరాజ్ డిమాండ్**



**బాలానగర్, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :**హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం హెచ్ఏఎల్ హైదరాబాద్లోని సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు రవి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ను అధికారికంగా ఆవిష్కరించారు.ముదిరాజ్లను బీసీ-ఏ లోకి మార్చాలిక్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షుడు రవి ముదిరాజ్ ముఖ్య డిమాండ్ను వినిపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా, ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ – డీ నుంచి బీసీ – ఏ కేటగిరీలోకి మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సామాజిక అభివృద్ధిపై దృష్టి:ఈ సందర్భంగా రవి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక బృహత్తర సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రబలుతున్న నిరుద్యోగ సమస్య, పేదరికం, నిరక్షరాస్యతను రూపుమాపడానికి హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సభ్యులకు దిశానిర్దేశం చేశారు. సామాజిక మార్పు కోసం సంఘం సభ్యులు నిబద్ధతతో పని చేయాలని కోరారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ, సమావేశ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సురేష్, కోశాధికారి తలారి సత్యనారాయణ, ఉమా మహేష్, సభ్యులు రోహిణి, చంద్రశేఖర్, బాల్రాజ్, సుదర్శన్, అమృత, శ్రీకాంత్, ప్రశాంత్, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్, హిమబిందు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** నలగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్యఅతిథిగా హాజరైనారు.జిల్లా కేంద్రంలో మదర్ థేరిస్సా నిర్మల్ హృదయ్ చారిటబుల్ ట్రస్ట్ నందు వృద్ధులకు కావలసిన నిత్యవసర వస్తువులు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం చారిటబుల్ సభ్యులు మానసిక వికలాంగులు మధ్య కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ యువత రైతులకు మేధావులకు ఆదర్శంగా నిలిచిన ఎంపీ రఘువీర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని కొనియాడారు. రాజకీయాల్లో ప్రజలతో మమేకమై రాష్ట్ర రాజకీయాలను శాసించిన జానారెడ్డి రాజకీయ వారసుడుగా నేడు ప్రశంసలు అందుకుంటున్న రఘువీర్ రెడ్డి దేశంలో అత్యధికమైన మెజార్టీతో గెలుపొందారని అలాంటి నాయకుడి అడుగుజాడల్లో కాంగ్రెస్ నడుస్తుందని అన్నారు. అదేవిధంగా పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో అయాన్ష్ భార్గవ్ ట్రస్ట్ వారు నార్కెట్పల్లి చెరువుగట్టు దేవస్థానం నందు భక్తులకు అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు వివిధ నియోజకవర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్లో మహిళా భవనం ప్రారంభం



**కూకట్ పల్లి, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బ్లాక్. సి, రోడ్ నెం 3 లో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా భవనాన్ని వివిధ పొదుపు సంఘాల సభ్యులు, స్థానిక మహిళా నేతలు కలిసి ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పొదుపు సంఘాల కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాల భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు తెలియజేస్తూ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే అరేకెపుడి గాంధీకి, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ లతో పాటుగా సంబంధిత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, డిసెంబర్ 03 (క్రైమ్ మిర్రర్)** :నూతన సంవత్సరం (2026) సందర్బంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ని వారి కార్యాలయంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# సీఐ వెంకట సుబ్బారావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :** నూతన సంవత్సర శుభ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి శుక్రవారం కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు ని, డిఐ కొండలరావు, ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రజలకు ఎలాంటి సమస్య అయినా పరిష్కరించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సహకరిస్తూ ఉంటానని అన్నారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలు పరిష్కరిస్తూ ఉంటున్న పోలీసు అధికారులకు పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, రమేష్ తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధల మధ్య శబరిమల యాత్రకు బయలుదేరిన ఆర్.కే. రాజు గురుస్వామి శిష్య బృందం

**బాలానగర్, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ హెచ్ ఏ ఎల్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ శబరిమల అయ్యప్ప స్వామి యాత్ర ఘనంగా ప్రారంభమైంది. 46 రోజుల కఠిన దీక్షను నియమ నిష్ఠలతో పూర్తి చేసిన ఆర్.కే. రాజు గురుస్వామి శిష్య బృందం పవిత్రమైన ఇరుముడి కట్టుకుని శబరిమల మహా యాత్రకు బయలుదేరింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం భక్తులతో కిటకిటలాడింది. మురళిధరన్ గురుస్వామి, రమణ గురుస్వామి, బాబు గురుస్వామి సహా పలువురు గురుస్వాములు యాత్రలో పాల్గొని స్వాములకు ఆశీర్వచనాలు అందించారు. మొత్తం 200 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, 21 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించి శబరిమల యాత్రకు సిద్ధమయ్యారు. "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగగా, భక్తులంతా శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక వాతావరణంలో యాత్రకు సాగనంపారు. ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపిందని స్థానికులు తెలిపారు.





# సరికొత్త ఆలోచనలతో నూతన సంవత్సరంలో ప్రజలందరూ నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి

- ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాలు వెల్లివిరియాలని..
- ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి
- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జనవరి 03 (క్రైమ్ మిర్రర్):** :2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ని ఖైత్లాపూర్ లోని వారి నివాసంలో కూకట్ పల్లి నియోజకవర్గం డివిజన్ ల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంత సుఖ సంతోషాలతో ఉండాలని, పార్టీ పటిష్టతకు మరింత పాటు పడాలని సూచించారు. ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు, ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారన్నారు. భవిష్యత్ కోసం కష్టపడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సరికొత్త ఆలోచనలతో నూతన సంవత్సరంలో జోష్ తో ముందుకు సాగాలని ఆశీస్తున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి అందరం ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్,





కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుధాం, సుంకన్న, విఠల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు ప్రకాష్ ముదిరాజ్, అరుణ్ గౌడ్, జమీల్, కనకయ్య, రాము, మహేష్ గౌడ్, శేఖర్ గజానంద్, శివ జిల్లా, బాల, నరసింహా యాదవ్, సప్పిడి భాస్కర్, నాగేందర్, అంజి రెడ్డి, జిబిన్, బాలయ్య, శ్రీనివాస రెడ్డి, ఆది రెడ్డి, చోట మొయిజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- జిల్లా ఎస్పి రోహిత్ రాజు.
- చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు.






**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 02 :** జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-శ×× లో భాగంగా పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ -స్మైల్ శ×× కి సంబందించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్-శ× ఇ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ - శ్రీ× కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 18సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి,వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడికొండ కుమార్

**కూకట్ పల్లి, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచి వాలయంలో మేడికొండ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడికొండ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏలాంటి పరిస్థితుల్లో ఉన్న పార్టీని విడలేదని, పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కృషి చేస్తూ, కార్యకర్తలందరినీ ఏకతాటిపై తీసుకోని వచ్చి పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళు న్నామని అన్నారు.

# విద్యార్థులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'పై అవగాహన కల్పించిన ఎస్ఐ స్వప్న

- భద్రాచలంలో స్కూల్ బస్సు డ్రైవర్లకు 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 02:** విద్యార్థుల భద్రతే లక్ష్యంగా భద్రాచలం పట్టణ పోలీసులు తనిఖీలు చేపట్టారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సు మరియు ఆటో డ్రైవర్లకు పట్టణ ఎస్ఐలు స్వప్న, శ్యామ్ శుక్రవారం 'డ్రంక్ అండ్ డ్రైవ్' పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.విద్యార్థులకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్'పై అవగాహన.. తనిఖీల అనంతరం ఎస్ఐ స్వప్న పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, వారికి 'గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్' (మంచి స్పర్శ – చెడు స్పర్శ) గురించి వివరంగా వివరించారు. ఎవరైనాఅపరిచిత వ్యక్తులు మిమ్మల్నిఅసభ్యంగా. తాకినప్పుడు




భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలి. అపరిచితులు ఇచ్చే తినుబండారాలను తీసుకోకూడదు. ఏదైనా ఆపద కలిగితే వెంటనే డయల్ 100'కు సమాచారం ఇవ్వాలి.విద్యార్థుల భద్రత విషయంలో అటు పాఠశాల యాజమాన్యం, ఇటు తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

# మంథని అభివృద్ధికి మారుపేరు దుద్దిళ్ల శ్రీధర్ బాబు

- ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు
- గుండారం అభయాంజనేయ స్వామి ఆలయానికి ధూప దీప నైవేద్య నిధుల మంజూరు
- మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**పెద్దపెల్లి జిల్లా కమాన్‌పూర్/గుండారం క్రైమ్ మిర్రర్.జనవరి 3 : న్యూస్:** మంథని నియోజకవర్గ అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన వ్యక్తి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో ఆయన చూపుతున్న చొరవ వల్లే మంథని నియోజకవర్గం నిరంతర అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి ధూపదీపనైవేద్యాల నిర్వహణ కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గుండారం గ్రామ టప్ప వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిడుగు శంకర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైనాల రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, మంథని నియోజకవర్గానికి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించిన ఘనత దుద్దిళ్ల కుటుంబానికే చెందుతుందని అన్నారు. ప్రజల అవసరాలను



గుర్తించి ఆలయాల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, అడబాల చంద్రయ్య, ఉప సర్పంచ్ అంబీరు రాజేందర్, ఆలయ ధర్మకర్తలు దండే సదయ్య, అరిష ఎల్లయ్య, వార్డు సభ్యుడు దామెర దేవయ్య, పిడుగు సదయ్య, వి.ఎస్.ఎస్. రాజేష్, ముకుంద శ్రవణ్, ముథం కొమురయ్య, పిడుగు పోచమల్లు, గరిగంటి సదయ్య, సింగం అశోక్, వడ్లకొండ అభిరామ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శంకర్ పల్లి ఆదర్శ పాఠశాలలో కరాటే ప్రోగ్రాం

- రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్త్ డాన్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ , ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పిఎం శ్రీ టి జి ఎం ఎస్ శంకర్పల్లి సెల్ఫ్ డిఫెన్స్. పీఎం శ్రీ మూడు నెలల సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా తరగతులు శంకర్పల్లి ఆదర్శ పాఠశాలలో జరుగుతున్నాయని కరాటే మాస్టర్ రవీందర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్త్ డాన్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత



విద్యార్థినిలకు కరాటే పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థినిలు అక్షర ఏడవ తరగతి, వైష్ణవి 8వ తరగతి, మోక్షిత ఏడవ తరగతి,లహరి ఏడవ తరగతి, అనూష ఏడవ తరగతి విద్యార్థినిలు గెలుపొందారు. వారికి స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ అశోక్ ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

# అడిషనల్ డీసీపీ హనుమంతరావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :** నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారంఅడిషనల్ డీసీపీ హనుమంతరావు ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదే శివ చౌదరి, మిత్ర బృందం తో కలిసి అడిషనల్ డిసిపి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఉన్నతమైన ఆలోచనలతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభిద్దాం.

- తహసీల్దార్ వెంకటేశ్వర్లు.
- రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు.



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 02:** ఉన్నతమైన ఆలోచనలతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించాలని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో తాసిల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లో జరిగిన అనుభవాలను తీసుకొని భవిష్యత్తుపై ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని కోరారు. భద్రాచలం రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనటం అభినందనీయమని అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం లో రేషన్ డీలర్ల కీలకపాత్ర అని ఎమ్మార్వో అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబిపి పథకం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొత్తగా కార్డులు పొందిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సందీప్ పట్టణ రేషన్ డీలర్స్ పందు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ఇచ్చిన హామీలు 420 హామీలు Nri. సాగర్ ప్రెస్ మీట్



**పెద్దపల్లి జిల్లా రామగిరి క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 3 న్యూస్:** మంథని ,420 హామీలు,6 గ్యారంటీ లు గాలి కి వదిలేసి శ్రీధర్ బాబు మీ ఉనికి కోసం కాంగ్రెస్ నాయకుల తో ప్రెస్ మీట్ పెట్టించి,జన నేత పుట్ట మధు అన్న మీద అవినీతి ఆరోపణలు చేస్తే దీ=హ పార్టీ కార్యకర్త లు,పుట్ట మధు అన్న అభిమానులు ,నాయకులు చూస్తూ ఊరుకోము గాక ఊరుకోం అని చీ=× సాగర్ అన్నారు.గెలిచిన నాటి నుండి పుట్ట మదు అన్న పై అవాస్తవమైన ఆరోపణలు చేసి శ్రీధర్ బాబు ఇప్పటి కి నిరూపించిన దాఖలాలులేవు . ఆరోపణలు ఆరోపణలుగానే మిగిలిపోతున్నాయి గానీ నిరూపించలేదు.పుట్ట మధు అన్న నీ రౌడీ గా ,దోషి గా చిత్రీకరించి అనేక ఆరోపణలు చేస్తూ రాజకీయంగా ఎదిగినవు తప్ప మంథని అభివృద్ధి పై ప్రజలను ఓటు అడిగే దమ్ము ఉందా శ్రీధర్ బాబు అని ఎన్నారై సాగర్ ప్రశ్నించారు.పుట్ట మధు పై అబద్ధపు ఆరోపణ చేయకుండా గెలిచే సత్తా ఉందా మీకు శ్రీధర్ బాబు అని అన్నారు.మంథని నియోజకవర్గం ని అభివృద్ధిని చేయకుండా పుట్ట మధు అన్న పై అవినీతి ఆరోపణలు చేస్తూ నిరూపించకుండా,మంథని ప్రజల దృష్టి మరల్చు తూ మంథని అభివృద్ధిని ని గాలి కి వదిలేసి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు ,మానుకోండి శ్రీధర్ బాబు.అభివృద్ధి పై దృష్టి పెట్టాలని మంత్రి శ్రీధర్ కి తెలియజేస్తున్నా .పుట్ట మధు అన్న ఆరు గ్యారంటీ లు ఎప్పుడు ఆమలుచేస్తారు అని మంథని ప్రజల పక్షాన ప్రశ్నించి నందుకు శ్రీధర్ బాబు ,పుట్ట మధు అన్న ఇంటిపై కాంగ్రెస్ నాయకుల తో దాడి చేపిస్తారా శ్రీధర్ బాబు.మంథని తో పాటు తెలంగా రాష్ట్రశీ లో ఉన్న మహిళ ల కి ప్రతీ నెలా 2500 ఇస్తాశీ అని మోసం చేసి పేద ప్రజల పక్షాన పుట్ట మధు అన్న ప్రశ్నించినందుకు ఈ మంథని నియోజకవర్గం లో పుట్ట మధు అన్న ని లేకుండా చేస్తావా మంత్రి శ్రీధర్ బాబు .రైతులు అన్నదాత ల కి ఎకరాకి 7500 రైతుబంధు ఇస్తాం అని చెప్పి అధికారం లోకి వచ్చిన తరువాత మీ మోసపూరిత హామీల ను ప్రశ్నించి నందుకు పుట్ట మధు ఇంటి పై మీ కాంగ్రెస్ నాయకులు దాడి చేస్తారా శ్రీధర్ బాబు. వృద్ధుల కీ 2000 రూపాయలు ఉన్న పెన్షన్ 4000 ఇస్తాం అని చెప్పి ఇవ్వకుండా ప్రశ్నించి నందుకు పుట్ట మధు ని మంథని లో నీకు రాజకీయశీ గా అడ్డు లేకుండా చేస్తావా మంత్రి శ్రీధర్ బాబు .విద్యా బరోసా 5 లక్షలు ఇస్తా అని చెప్పి ఇవ్వకుండా అడిగినందుకు పుట్ట మధు అన్న ఇంటి పై కాంగ్రెస్ నాయకులు దాడి కి దిగుతారా శ్రీధర్ బాబు.పుట్ట మధు గెలిచిన ఓడిన మంథని లో నే ఉన్నాడు నీ లాగా ఓడిన వేంటనే హైదరాబాద్ కి పారిపోలేదు .పుట్ట మధు పై రూపాయి ఖర్చు చేయకుండా గెలిచే దమ్ము ఉందా నీకు శ్రీధర్ బాబు.నీతి నిజాయితీ గా 70 వేల మంది ఓటర్లు పుట్ట మధు అన్న ని ఆదరించారు .మీరు పుట్ట మధు అన్న ఓడించడానికి అబద్ధపు అలవికానీ హామీలు ఎన్ని కోట్లు ఖర్చు చేసి గెలిచావో ఈ మంథని నియోజవర్గ ప్రజల కి తెలవదా శ్రీధర్ బాబు. అన్ని వనరులు ఉన్న మంథని ని నువ్వూ నీ తమ్ముడూ ఇసుక దందా లు లారీలూ గెలిచినా మరుసటి రోజూ నుండే బంజేస్తా అ అన్న నువ్వు ఎవరీ ప్రమేయమ్ తో లారీలూ నడుస్తున్నాయ్ శ్రీదర్ .ఎన్నిక లప్పుడు 10 కోట్లు ఖర్చు చేసిన నువ్వు పుట్ట మధు దే నైతిక విజయం అన్న విషయం శ్రీధర్ గుర్తుపెట్టుకోవాలి.కమాన్ పూర్ ఓజ్^ష ఎన్నికల లో 3 కోట్లు ఖర్చు చేసినం అని అబద్ధాలు చెప్తూ మంథని నియోజకవర్గం నీ అభివృద్ధి చేయకుండా ప్రజల దృష్టి మరల్చుతున్నారు .ఆ రోజు ఉన్న జనాభా 4500 ఓటర్ ల కి పుట్ట మధు అన్న 3 కోట్లు ఖర్చు ఎట్లా ఏ విధంగా ఖర్చు అయిందో శ్రీధర్ బాబు చిత్త శుద్ది ఉంటే వివరణ ఇవ్వాలి. నువ్వు ఇసుక మాఫియా లో ఆరి తేరినవ్ గనుక కమాన్ పూర్ ప్రజలు వాస్తవాలు తెలుసుకొని ఆ రోజు నిన్ను ఓడగొట్టారు ,పుట్ట మధు అన్న పై బూతు పురాణం మొదలు పెట్టింది కాంగ్రెస్ పార్టీ లో ఉన్న కీలక పదవుల లో ఉన్నవారు కాదా అని అడుగుతున్నా శ్రీధర్ నీ పద్ధతి మార్చుకో లేకుంటే రానున్న రోజుల లో మంథని ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు .మీ శ్రీదర్ బాబు పై పుట్ట మధు అన్న పోరాటం ఆగదు గాక ఆగదు అని తెలియజేస్తున్నా.శ్రీదర్ బాబు అబద్ధాలు చెప్పి అధికారంలో కి వచ్చి ఇప్పటి కి రెండు సంవత్సరాల కాలం గడిచిన ఫ్రీ బస్ తప్ప ఏమైనా అమలు చేసిందా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మంథని ప్రజలు ఆలోచన చేయాలి.ప్రజలకి ఇచ్చిన హామీలు అమలు చెయ్యమని అడిగితే ,పుట్ట మధు అన్న ప్రశ్నించు తే ఈ మంథని నియోజవర్గం లో పాలకులూ బెదిరింపుల కి గురి చేస్తూ విచ్చల విడి గా అవినీతి కి పాల్పడుతున్నా మాట వాస్తవం కాదా .పుట్ట మధు అన్న ని ఆరోపణ లు చేసి లేకుండా చేస్తే కాంగ్రెస్ నాయకుల అక్రమాలు ఆగడాలు ఇసుక దందాలు అడ్డు అదుపు లేకుండా ఉంటుంది అని శ్రీధర్ బాబు కుట్ర ని ఈ సమాజం ,మంథని ప్రాంత ప్రజలు గుర్తించాలి . అంబేద్కర్ చౌరస్తా కి వొచ్చి శ్రీధర్ 40 సంవత్సరాల అభివృద్ధి ఏం చేసినవు చెప్పగలవా చెప్పే దమ్ము ఉందా. ఆస్తులు సంపాదించుకున్నారు తప్ప మంథని అభివృద్ధి చెందలేదు.వందలు వేల కోట్లు నిధులు తీసుకొస్తున్నా అని చెప్పుకుంటున్న శ్రీధర్ బాబు వేల కోట్లు మీ తమ్ముడు శ్రీను బాబు మరియు నీ చుట్టూ ఉన్న నాయకుల జేబులు నిండుతున్న మాట వాస్తవం కాదా మంథని అభివృద్ధి శూన్యం. ఇప్పటికీ అన్ని వనరులు ఉన్న మంథని ని అభివృద్ధి కి నోచుకోలేదు అంటే నీ పాలన ఏ విధంగా ఉందో కనిపిస్తూ ఉంది నీ అవినీతి వల్లనే మంథని అభివృద్ధి చెందక పోవడశీ బాధాకరం.ఒక్క పుట్ట మధు ని అడ్డు లేకుండా,నీకు రాజకీయం గా ఎదురు లేకుండా చేసుకునే కుట్ర ని మంథని నియోజకవర్గ ప్రజలు అంత గమనిస్తూ ఉన్నారు తస్మాత్ జాగ్రత్త శ్రీధర్ బాబు అని చీ=× సాగర్ హెచ్చరించారు.అసత్యపు ఆరోపణ ల తో పబ్బం గడుపుతున్న శ్రీధర్.బీఆర్ ఎస్ పార్టీ గులాబీ జెండా,పుట్ట మధు చేతి లో రానున్న రోజుల లో శ్రీధర్ ఓటమి చూడక తప్పదు అని ఆయన దీమా వ్యక్తం చేశారు.శ్రీధర్,డబ్బు తో గెలుస్తా అనుకుంటే శ్రీధర్ బాబు నీ మూర్ఖత్వం,ఒకటి రెండు సార్లు గెలవచ్చు గానీ ఎప్పటి కి అది సాధ్యం కాదు గుర్తుపెట్టుకోవాలి.పుట్ట మధు అన్న రానున్న రోజుల లో మంథని ఎంఎల్ఏ గా గెలవడం ఖాయం,పుట్ట మధు తోనే అభివృద్ధి సాధ్యం అని అర్ధమైంది మంథని ప్రజలు నీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర లోనే ఉన్నాయి నువ్వు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఆరు గ్యారంటీ ల కార్డ్ తో మంథని నుండే మరో ఉద్యమం చేస్తాం నీకు మంత్రి పదవి వచ్చింది గానీ హామీల అమలు తుంగలో తొక్కినవు శ్రీధర్ బాబు.అవినీతి కి కేర్ ఆఫ్ అడ్రస్ శ్రీధర్ ఎలక్షన్ ల అప్పుడే నోట్ల సంచుల తో వొచ్చి ఓట్లు వేయించుకొని హైదరాబాద్ లో మకాం వేసి నీ తమ్ముడు శ్రీను బాబు కమిషన్ లకు కక్కుర్తి పడి ఈ ప్రాంతశీ ని అభివృద్ధి చేయకపోవడం దురదృష్టకరం ఇప్పటికైనా శ్రీధర్ బాబు కి కనువిప్పు కలగాలి .పుట్ట మధు మీద కక్షా రాజకీయాలు మానుకొని మంథని ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తా ఉన్న .ఈ మంథని నియోజకవర్గం లో ఎంతో మంది ని రాజకీయ నాయకులు గా తీర్చి దిద్దిన ఘనత పుట్ట మధు అన్న గారిది .అధికారం కోసం 420 హామీలు ఇచ్చి మోసం చేసిన ఘనత శ్రీధర్ బాబు ది కాంగ్రెస్ పార్టీ ది కాదా ప్రజలు ఆలోచన చేయాలి.శ్రీధర్ బాబు సమయం వృధా చేయకుండా అన్ని వనరులు ఉన్న మంథని ని అభివృద్ధిని వైపు తీసుకెళ్లాలని బీఆర్ ఎస్ పార్టీ పక్షాన కోరుతున్న.అక్రమ కేసుల కో,నీ బెదిరింపుల కి భయపడం గాక భయపడం అని తెలియజేస్తున్న.పోలీస్ వ్యవస్థ నీ చేతిలో ఉందని అధికార దుర్వినియోగం చేస్తున్నావ్ చట్టాలు ఉన్నాయ్ శ్రీధర్ బాబు న్యాయపరంగా పోరాటం చేస్తాం,దీ=హ పార్టీ కార్యకర్త లని కంటికి రెప్పల కాపాడుకుంటాం మా పోరాటం పేద ప్రజల పక్షాన ఆగదు గాక ఆగదు అని మంథని కి చెందిన దీ=హ చీ=× సాగర్ అన్నారు

## ఈత చెట్టు మీద నుండి జారిపడ్డ గీత కార్మికునికి తీవ్ర గాయాలు..



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 3 న్యూస్ :** కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తోడేటి చిన్న కనకయ్య తండ్రి రామయ్య గీత వృత్తిలో భాగంగా నిన్న సాయంత్రం ఈత చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా అది గమనించిన తోటి గీతా కార్మికులు హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చెట్టుపైనుండి కిందపడిన గీత కార్మికునికి ప్రభుత్వపరంగా ఎక్స్గ్రేషియా ఇప్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని పేరపల్లి గీత కార్మికులు కోరారు.

## ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రెజెంట్ లో పాల్గొన్న నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 02:** ప్రజాభవన్లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కీలక జరిగిన 'నీళ్లు–నిజాలు' అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణ–గోదావరి నదీజలాల నీటి కేటాయింపులు, బీఆర్ఎస్ ఆరోపణలపై చర్చ జరిగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,కార్పోరేషన్ చైర్మన్లుతో పాటు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు 2014 నుంచి నేటి వరకు కృష్ణా– గోదావరి నదిలో నీటి కేటాయింపులు, బీఆర్ఎ ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ఒప్పందాలపై సీఎం అవగాహన కల్పించారని, పంచాయతీ ఎన్నికల ఫలితాలు, రెండేళ్ల ప్రభుత్వ పనితీరుని అడిగి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

